ఇచ్చోడ: ముత్రా(కే) ప్రతిజ్ఞ చేస్తున్న మాజీ సర్పంచ్, మహిళలు

నిర్మల్: కేక్ కట్ చేస్తున్న మహిళలు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఎదులాపురం/జైనథ్/బోథ్/ఇచ్చోడ/తలమడుగు/ఉట్నూర్‌రూరల్/ఇంద్రవెల్లి/నిర్మల్‌అర్బన్/నిర్మల్‌చైన్‌గేట్/లక్ష్మణచాంద/నర్సాపూర్(జీ)/భైంసా/కుంటాల/ముథోల్/కుబీర్/ఖానాపూర్‌రూరల్/కడెం/దస్తురాబాద్, మార్చి 8 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళా ఉద్యోగులు, కార్మికులను సన్మానించారు. ఆదిలాబాద్‌లోని డీఎల్ఎస్‌ఏ కార్యాలయంలో రెండవ అదనపు న్యాయమూర్తి డాక్టర్ పీ శివరాంప్రసాద్ మహిళా న్యాయమూర్తులను శాలువాలతో సన్మానించారు. ఇచ్చోడ మండలంలోని ముత్రా(కే) గ్రామంలో మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి మొక్కను నాటి మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. నిర్మల్‌లోని బస్ డిపో, బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలాల్లో మహిళా గ్రామసభను నిర్వహించారు.

డెస్క్ టేబుల్స్ అందజేయడం అభినందనీయం

గుడిహత్నూర్, మార్చి 8 : గిరిజన విద్యార్థులకు డెస్క్ టేబుల్స్ ఐడీబీఐ బ్యాంక్ వారు అందజేయడం అభినందనీయమని ఆదిలాబాద్ డీఈవో ప్రణీత అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని సీతాగోంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో ఉదయ్‌రావ్, బ్యాంక్ మేనేజర్ మహేందర్, సాయికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణంలో దొంగతనం

సోన్, మార్చి 8: నిర్మల్ జిల్లా సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామంలోని సౌమ్య ఫర్టిలైజర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి దొంగ చొరబడి రూ. 96వేల నగదును ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. మరుసటి ఉదయం యజమాన్ని దుకాణం తాళాలు పగులగొట్టి ఉండడంతో వెంటనే సోన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ సీసీ కెమెరాలో నిక్షిప్తమైన దొంగ కదలికల ఆధారాలను పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు దొంగను పట్టుకున్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సాకబ్‌యాదవ్ ఇదే దుకాణంలో 12 సంవత్సరాల నుంచి పని చేస్తూ యజమాని దుకాణంలో చొరబడి దొంగతనానికి పాల్పడి అందులో ఉన్న నగదు రూ. 96వేలను ఎత్తుకెళ్లాడు. వాటిని తిరిగి నగదును స్వాధీనం చేసుకున్నారు. త్వరతగతిన కేసును చేధించిన సోన్ సీఐ నవీన్‌కుమార్, సోన్, మామడ ఎస్ఐలు కే.గోపి, శ్రీకాంత్, పోలీసు సిబ్బంది భీమన్న,, ముజమిద్‌ను ఎస్పీ జానకీ షర్మిల అభినందించారు.

ఆదిలాబాద్‌లోని న్యూ హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఇసుక నిల్వలు

భారీగా ఇసుక నిల్వలు

ఆదిలాబాద్‌లోని న్యూ హౌసింగ్ బోర్డు ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న కలెక్టరేట్ సమీపంలో భారీగా ఇసుక నిల్వలు దర్శనమిస్తున్నాయి. గోడ పలకలతో చుట్టూ నిర్మించిన ఖాళీ ప్రదేశంలో అక్రమార్కులు భారీగా ఇసును నిల్వ చేస్తున్నారు. పోలీసులు ఇటీవల ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడంతో దళారులు రాత్రి సమయాల్లో ఇసుకను తరలిస్తూ నిల్వ చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. - ఆదిలాబాద్ ఫొటోగ్రాఫర్, మార్చి 8

ఉచిత వైద్య శిబిరం

సారంగాపూర్, మార్చి 8: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని చించోలి(బీ) మహిళ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్మల్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళ అభ్యర్థులతో పాటు ఉద్యోగులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరమణ, వైద్యులు అమీనా, శ్వేత, రవళి, నరేశ్, సతీశ్, రాజేశ్, అరవింద్ పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థులు ఎంపిక

జైనథ్, మార్చి 8: సమాజంలో వినూత్న ఆలోచనలకు గాను ప్రభుత్వం నిర్వహించే ఇన్‌స్పైర్ అవార్డులకు ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లోని మోడల్ స్కూల్ విద్యార్థులు బోడెవార్ నందిని, బతారు యువన్ తేజ్, షెండే అతశ్రీ ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాము తెలిపారు. వీరు భవిష్యత్ ప్రయోగాలకు రూ.10 వేలు అందుకోనున్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్, మార్చి 8: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలో (ఈఎంఆర్ఎస్) 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు గిరిజన రీజనల్ కోఆర్డినేటర్ అగస్టిన్, ప్రిన్సిపాల్ సౌరబ్ యాదవ్, అర్వింద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను విద్యార్థులు నేటి నుంచి ఆన్‌లైన్‌లో డౌన్‌లో చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని ఈఎంఆర్ఎస్ ఉట్నూర్, సిర్పూర్ కాగజ్‌నగర్‌లో పరీక్షా కేంద్రాలు ఉంటాయని తెలిపారు.

మహిళలపై వివక్షలు ఆగాలి

నిర్మల్ అర్బన్, మార్చి 8: పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ మహిళలపై వివక్ష ఆగడం లేదని ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి అన్నారు. శనివారం నిర్మల్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యాచారాలు జరుగుతున్నాయని వాటికి వ్యతిరేకంగా పరువు హత్యలను ఆపాలని మహిళలకు పిలుపునిచ్చారు..కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి రాజన్న, మహిళా సంఘం నాయకులు గంగామణి, లక్ష్మి, చిట్టి, లత, లలిత, విజయ పాల్గొన్నారు.

గడువులోగా పన్నులు చెల్లించాలి

భైంసా, మార్చి 8 : ఈ నెల 31వ తేదీలోగా మున్సిపల్ పరిధిలోని యజమానులు తమ పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ మేనేజర్ గౌరీశ్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా భైంసాలె రెవెన్యూ బృందం ఆధ్వర్యంలో పన్నులు వసూలు చేశారు. ఇక్కడ బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT NIRMAL
G.W.O.P.NO. 12 OF 2024

Between:
Maggidiwar Swetha W/o. Chiranjeevi, Aged 32 Years, Occ: Housewife R/o. H.No.3-98/7, Walegaon Village, R/M. Bhainsa, Dist. Nirmal. ... Petitioner
// And //
Gadpale Akash and to whomsoever it may be concerned .... Respondents

Whereas petitioner instituted a suit against defendant No.1 Gadpale Akash and Public at Large for permission to execute a register Sale Deed in favour of Gadpale Akash Pertaining to the Plot No.94 in Sy. No. 202 admeasuring 1200.00 Sq.Feet's situated at Bhainsa Town, Dist: Nirmal, the Hon'ble court on 21-11-2024 directed the plaintiff for publication of general notice in daily newspaper for any objections for execution of sale deed in favour of Gadpale Akash, this case is posted on 18-03-2025 for objections of public in General or any interested persons, it is the notice to them and in default of their appearance on the day aforesaid the suit will be heard and decide as per law (By order)

Sd/- Superintendent (Court of Principal District and session Judge at Nirmal)
(Through T.Ravinder Singh Advocate, Bhainsa.)

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, AKULA MALLAIAH (Old Name) Changed my Name as AKULA MALLESH (New Name), S/o. AKULA RAMCHANDAR, R/o. H.No. 1-38, Vill: Gundamwada, Mdl: Soan, Dist. Nirmal, PIN:504106, as for my SSC Memo No.634698 with Roll No.1126553.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

రాజీమార్గమే రాజమార్గం

భైంసా: లోక్ అదాలత్‌లో భైంసా న్యాయమూర్తి అజయ్ కుమార్

భైంసా, మార్చి 8 : కక్షిదారులు ఏండ్ల తరబడి తమ కేసులతో కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీమార్గంలోనే సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని, రాజీమార్గమే రాజమార్గమని భైంసా న్యాయమూర్తి అజయ్ కుమార్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా భైంసాలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 475 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 370 కేసులు పరిష్కారం

బోథ్, మార్చి 8: ఆదిలాబాద్ జిల్లా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 370 కేసులు పరిష్కరించినట్లు జడ్జి మౌనిక తెలిపారు. సంవత్సరాల నుంచి పరిష్కారం కానీ కేసులను ఒక్క రోజులోనే రాజీమార్గం ద్వారా పరిష్కారం చేయడం ద్వారా కక్షిదారుల సమయం డబ్బు ఆదా అవుతుందన్నారు. సీసీ కేసులలో 22, ఓఎస్ 1, ఎంసీ 1, డీవీసీ 1, ఎక్సైజ్ 15, సీసీ అడ్మిషన్ 31, ఎస్టీసీ 299 మొత్తం 370 కేసులు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. బ్యాంకు అదాలత్‌లో బోథ్ ఎస్‌బీఐ బ్యాంకు వారి ద్వారా 4 కేసులలో రూ.5,77,000 రికవరీ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీ శ్రీధర్, ఏజీపీ పంద్రం శంకర్, బార్ అధ్యక్షులు వామన్ రావ్ దేశ్ పాండే, అంగద్ కేంద్రె, సుభాష్, మోహన్ రావ్, రూపేందర్ సింగ్, హరీశ్, విజయ్, జమీర్, దమ్మాపాల్, పోలీసు, బ్యాంకు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్ ఇన్‌చార్జి డీడీగా అంబాజీ

డీటీడీవో అంబాజీ

ఉట్నూర్, మార్చి 8: ఉట్నూర్ ఇన్‌చార్జి డీడీగా అంబాజీని అధికారులు నియమించారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎర్రయ్య ఫిబ్రవరి 28వ తేదీన రిటైర్డ్ కావడంతో నిర్మల్ డీటీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న అంబాజీని ఇన్‌చార్జిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక ఏడు నెలలుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులో హైదరాబాద్‌లోని గ్రామీణ ఉపాధి హామీలో ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న ఎర్రయ్యను నాలుగు రోజులకు గాను నియమించిన విషయం తెలిసిందే.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్, మార్చి 8: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దావుల భోజన్న సతీమణి ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఇక్కడ బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు సోలంకి సత్యానారాయణ, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, గ్రంథాలయ డైరెక్టర్ రమణ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు రమణ, డాక్టర్ సునీల్ ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

భైంసా, మార్చి 8 : నిర్మల్ జిల్లా భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామారావు పటేల్ కుంటాల మండలం వెంకూర్‌కు చెందిన మంగళి భూమన్నకు రూ.37 వేల సీఎం సహాయనిధి చెక్కును శనివారం అందజేశారు. కార్యక్రమంలో కుంటాల మండల నాయకులు వెంగల్ రావ్, బాజీరావు పటేల్, శివయ్య పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కడెం/దస్తురాబాద్ : వేసవిలో వడదెబ్బ తగులకుండా ప్రజలు తగు చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. కడెం మండలం మిద్దెచింత గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణులు, కిశోర బాలికలు, బాలింతలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శైలేందర్ కన్నయ్య, హెచ్‌వీ లలిత, వైద్య సిబ్బంది సంతోష్, రాజేందర్, రవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

దస్తురాబాద్, మార్చి 8 : దేశంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మహిళలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రామిక మహిళల హక్కులపై వివక్ష దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆహార పదార్థాలు, వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపిందని ఆరోపించారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులు, జాతీయ ఆరోగ్య మిషన్, కేంద్ర ప్రభుత్వంలో పని చేసే వారు మహిళలే అత్యధికంగా ఉన్నారు. కానీ వీరికి కనీస వేతనం అమలు చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మంజుల, నాయకురాలు సుజాత, వందన, ప్రమీల, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కూలిలతో పనుల వివరాలు తెలుసుకుంటున్న డీఆర్డీవో రాథోడ్ రాజేశ్వర్

ఇంద్రవెల్లి, మార్చి 8: జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనులు ఈ నెల 15వ తేదీలోపు పూర్తి చేయాలని డీఆర్డీవో రాథోడ్ రాజేశ్వర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాగూడ(జీ), మెండపల్లి, ఇన్‌కర్‌గూడ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్డీవో రాథోడ్ రాజేశ్వర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల వ్యవసాయ భూముల్లో నిర్మాణం చేసిన పశువుల పకలను పరిశీలించి, వాటికి చేసిన ఖర్చుల వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వ్యవసాయ భూముల్లో నిర్మాణం చేపడుతున్న పశువుల పకల నిర్మాణ పనులు ఈ నెల 15లోపు పూర్తి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో 100మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, టీఏలు సంతోష్‌జైస్వాల్, గణేశ్, మహేందర్, ధమ్మానంద్ ఉన్నారు.

గోవుల అక్రమణ రవాణా నిషేధించాలి

బోథ్, మార్చి 8: గోవుల అక్రమ రవాణాను నిషేధించాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు శనివారం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. రంజాన్ సందర్భంగా గోవుల అక్రమ రవాణా జరిగే వీలున్నందున వాటిని నిరోధించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బోథ్, సొనాల మండలాలకు చెందిన గోరక్షక్, బజరంగ్‌దళ్, హిందూవాహిని సంఘాల నాయకులు ఉన్నారు.

విద్యా వనరుల కేంద్రం ప్రారంభం

ఎదులాపురం, మార్చి 8 : మావల మండలంలో మండల విద్యావనరుల కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి డీబీసీడీవో రాజలింగు, ఎంపీడీవో శంకర్, ప్రత్యేకాధికారి నారాయణ, తహసీల్దార్ వేణు, ఎంఈవో సరోజ పాల్గొన్నారు.

వికాసం పాఠశాలకు క్రీడా సామగ్రి

కిట్‌తో విద్యార్థులు

ఉట్నూర్, మార్చి 8: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ వికాసం ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు రూ.2 లక్షల విలువ గల క్రీడా సామాగ్రిని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఐటీ కంపెనీ యోట టెక్ స్పోర్ట్స్ కొండాపూర్ అందించారని ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ వికాస్, పీడీ కోట్నాక్ జలపత్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ సీఈవో శ్రీనివాస్ అల్లాడి, వైస్ ప్రెసిడెంట్ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ బాలుడికి ఆర్థికసాయం

భైంసాటౌన్, మార్చి 8 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని ఇలేగాంలో ఓ కుటుంబం వలసకు రాగా గత నెల 25వ తేదీన రజిని అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. తల్లి మృతితో అనాథగా మారిన శివకుమార్‌ను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన పుప్పాల దేవీదాస్ యూపీఐ ద్వారా సోషల్ మీడియాలో ఆర్థిక మద్దతు కోరగా రూ.30800 వచ్చాయి. నగదు మొత్తాన్ని బాలుడికి గ్రామస్తుల సమక్షంలో శనివారం అందజేశారు. తల్లిని కోల్పోయిన శివకుమార్‌ను అతని పెద్దమ్మ శారద అంకాపూర్‌కు తీసుకెళ్లిపోయారు. గ్రామానికి చెందిన నాయకులు దత్తు, శంకర్, మాజీ సర్పంచ్ అమృత్ పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
దస్నాపూర్ శాఖ (19711)
తానీషా గార్డెన్స్ సమీపాన, దస్నాపూర్, ఆదిలాబాద్-504 001.

Ref No : RON/CRLD/139/2024-25 తేది: 07/03/2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ కమ్మల గంగన్న తండ్రి శ్రీ కమ్మల సాంబులు, ఫ్లాట్ నెం.201, సప్తగిరి అపార్ట్‌మెంట్స్, కెసిబి గార్డెన్ సమీపాన, ఆదిలాబాద్ 504001. **2. శ్రీమతి కమ్మల రాధిక భర్త శ్రీ కమ్మల గంగన్న,** ఫ్లాట్ నెం.201, సప్తగిరి అపార్ట్‌మెంట్స్, కెసిబి గార్డెన్ సమీపాన, ఆదిలాబాద్ 504001. **3. శ్రీ బండి గంగాధర్ తండ్రి బండి రాములు,** ఇం.నెం. 1-1-114/69, రవీంద్ర నగర్, ఆదిలాబాద్ 504001.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: **రూ. 19,72,696.97 + 01.03.2025 నుండి వడ్డీ, లీగల్ మరియు ఇతర చార్జీలు.**

విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఇప్పుడు ఆదిలాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేసిన ఇప్పుడు ఆదిలాబాద్‌లో విలీనం చేసిన ఆదిలాబాద్ జిల్లా, మావల మండలం, దస్నాపూర్ గ్రామం, జిపి వద్ద గల, 80*60=4800 చ.అ. మొత్తం విస్తీర్ణంలో, సర్వే నెం.24/ఎలో ప్లాట్ నెం.లు. 51 మరియు 52పై నిర్మించబడిన మెసర్స్ శ్రీ శ్రీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ద్వారా నిర్మించబడిన మరియు ప్రమోట్ చేయబడిన నివాస ఫ్లాట్లు, సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: ప్లాట్ నెం.53, ఉత్తరం: రోడ్, దక్షిణం: పొరుగువారి ప్లాట్లు.
సప్తగిరి అపార్ట్‌మెంట్స్‌గా పేరొందిన రెసిడెన్సియల్ ఫ్లాట్ కాంప్లెక్స్ యొక్క 26.67 చ.గజాలు భూమి అవిభాజ్య వాటాతో సహా, కామన్ ఏరియాలు కలిపి, 1100 చ.అ. బిల్టప్ ఏరియాతో రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.201 యావత్తు, సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ మరియు ఫ్లాట్ నెం.204, దక్షిణం: ఖాళీ మరియు పొరుగువారి ప్లాట్.

రిజర్వు ధర: రూ.17,58,000/- బయానా: రూ.1,75,800/- బిడ్ పెంపుదల రూ.20,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 11-04-2025 (శుక్రవారం), మ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.

మొబైల్ నం. మరియు చెల్లుబాటుగు ఇ-మెయిల్ ID ఉపయోగించి **https://baanknet.com**లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. వివరాల కొరకు సంప్రదించండి: **8291220220** ఇ-మెయిల్ **ID support.baanknet@psballiance.com**. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్లను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదారులు వెబ్‌సైట్ **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** మరియు **www.unionbankofindia.co.in** ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దస్నాపూర్ శాఖ తానీషా గార్డెన్స్ సమీపాన, దస్నాపూర్, ఆదిలాబాద్-504001, ఫోన్ నెం.9653319711, ఇమెయిల్: ubin0819716@unionbankofindia.bank.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ప్రదేశం: దస్నాపూర్, ప్రచురణ తేది: 09.03.2025 అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

ఆంబోతు దాడిలో వృద్ధుడు మృతి

ఉట్నూర్ రూరల్, మార్చి 8: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో ఆంబోతు దాడి చేయడంతో వృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్యాంపూర్ గ్రామ పంచాయతీలోని బుడుందేవ్ నగర్‌కు చెందిన మక్కల సాయిలు(65) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ఊరిలో తిరుగుతున్న ఆంబోతు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఉట్నూర్ సీహెచ్‌సీ దవాఖానకు తరలించడంతో అప్పటికే సాయిలు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

లక్ష్మణచాంద, మార్చి 8 : ప్లాస్టిక్ వాడకాన్ని మహిళలు నిషేధించడంలో ప్రముఖ పాత్ర వహించాలని ఎంపీడీవో రాధిక అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పార్‌పల్లి గ్రామంలో మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామస్తులు ఎంపీడీవో రాధికను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

లక్క సేకరణతో ఉపాధి

అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్వో గులాబ్‌సింగ్

భీంపూర్, మార్చి 8 : అటవీ ప్రాంతంలోని గిరిజనులు లక్క సేకరణతో ఉపాధి పొందవచ్చని ఎఫ్ఆర్వో గులాబ్‌సింగ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లి(టీ) గ్రామంలోని రైతు వేదికలో శనివారం అటవీ శాఖ ఆధ్వర్యంలో లక్క సేకరణపై శిక్షణ సదస్సు నిర్వహించారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన మాస్టర్ ట్రైనర్లు ఈ అంశంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో మోపతిరావు, ఎఫ్‌బీవోలు రామేశ్వర్ , శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

నృత్యం చేస్తున్న విద్యార్థులు

ముథోల్, మార్చి 8 : విద్యార్థులు కష్టపడి చదివి వందశాతం మార్కులు తెచ్చుకోవాలని రబీంద్ర పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ అన్నారు. శుక్రవారం రాత్రి రబీంద్ర హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులు చేసిన నృత్యాలు, ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్లు పోతన్న యాదవ్, భీంరావు దేశాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చుక్కల దుప్పిని కాపాడిన గ్రామస్తులు

కడెం, మార్చి 8 : నిర్మల్ జిల్లా కడెం మండలం చిట్యాల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో నుంచి వన్యప్రాణి చుక్కల దుప్పిని కుక్కలు తరుముతు వస్తుండగా గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దుప్పి పడిపోయి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది. గ్రామస్తులు గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దుప్పిని బయటకు తీశారు. ఘటన స్థలానికి చేరుకున్న అటవీ సిబ్బందికి దుప్పిని అప్పగించారు. వారు దుప్పికి ప్రథమ చికిత్స అందించి సమీప అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. దుప్పిని కాపాడిన గ్రామస్తులను ఎఫ్ఆర్వో గీతారాణి, అటవీ శాఖ అధికారులు అభినందించారు.

10న బోథ్ వీడీసీ ఎన్నికలు

బోథ్, మార్చి 8 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నికలు ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు హడక్ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం బోథ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. షాదీఖానాలో ఉదయం 10 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు నామినేషన్ స్వీకరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో హడక్ కమిటీ సభ్యులు పుండ్రు దివాకర్ రెడ్డి, గణపతి, శివారెడ్డి, షేక్ అబుద్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రం సందర్శన

సోన్, మార్చి 8: నిర్మల్ మండలంలోని కొండాపూర్‌లో గల మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి బాలనగర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం సందర్శించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో తక్కువ భూమిలో ఎక్కువ రకాల పంటలు పండిస్తూ చేపల, కోళ్ల పెంపకం, కూరగాయలు, నువ్వు పంట, ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, ప్యాషన్‌ఫ్రూట్, బీట్‌రూట్, ఆకు కూరగాయలు పండిస్తూ చిన్న, సన్నకారు రైతులు చేసుకునే విధంగా మోడల్ ఫాంను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం బోసు, సీసీ సంతోష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఇష్టారాజ్యంగా పన్నుల వసూలు

ఖానాపూర్, మార్చి 8: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ తన ఇష్టానుసారంగా ఇంటి, వ్యాపార పన్నులు వసూలు చేస్తున్నాడని బీజేపీ నాయకులు ఆరోపించారు. శనివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించిన బీజేపీ మండల సమావేశంలో మున్సిపల్ పన్నుల వసూళ్లను ఖండిస్తూ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా సామన్య, నిరుపేదలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇంటి, వ్యాపార పన్నులు వసూలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. మున్సిపల్ చట్టానికి వ్యతిరేకంగా కమిషనర్ బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వకుండా సీజ్ చేయడం హేమమయమైన చర్యగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, ఖానాపూర్ నాయకులు మహేందర్, మనోజ్, శ్రీనివాస్, అనిల్‌రావు, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.